TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 64 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.27.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# స్థానికానికి సై




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తంచేసింది. సుదీర్ఘకాలంగా ఈ ఎన్నికలపై డోలాయమానంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఎన్నికలకు వెళ్లాలనే నిర్ణయించింది. దానికి అనుగుణంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో విడుదల చేసింది. దీనితో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల జాబితాలు మొదలు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా సమాచారం ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై జీవో నెంబర్ 09ని ప్రభుత్వ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్షించేందుకు డీజీపీతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయ్యింది. మరోవైపు క్షేత్రస్థాయిలో అధికారులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి(6), ఆర్టికల్ 243 టి(6) ప్రకారం సీట్ల రిజర్వేషన్ కోసం నిబంధనలు రూపొందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు విషయంలో రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ బుసాని వెంకటేశ్వరరావు ప్రత్యేక కమిషన్, తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల(ఎస్ఈఈఈపీసీ) సర్వేలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో బీసీల జనాభా 56.33 శాతంతో పోలిస్తే రిజర్వేషన్లు తక్కువగా ఉన్నాయని ఎత్తిచూపుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వన్‌మెన్ కమిషన్ నివేదిక సమర్పించిన విషయాన్ని ప్రస్తావించారు. బీసీ జనాభాకు తగ్గట్టుగా రాజకీయ ప్రాతినిధ్యం లేనందున వారి సంక్షేమం, అభివృద్ధి కోణంలో స్థానిక సంస్థల్లో ప్రస్తుత రిజర్వేషన్ స్థాయిని 42 శాతానికి పెంచాలని కమిషన్ చేసిన సిఫారసును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. "తెలంగాణ వెనుకబడిన తరగతులు (గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో సీట్ల రిజర్వేషన్లు) బిల్లు, 2025 (ఎల్.ఎ.బిల్. నం.04 ఆఫ్ 2025)"ను అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించాయని ప్రస్తావించారు. జీవోకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రకారం, బీసీ రిజర్వేషన్లను ఎస్ఈఈఈపీసీ-2024 ప్రకారం ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రాథమికంగా ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లలోనూ మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించారు.

నేడు ఉన్నతస్థాయి సమావేశం

స్థానిక ఎన్నికల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని శాఖలతో ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. శనివారం ఉదయం 11 గంటలకు దీన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ, పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొంటారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చిస్తారు. అదేరోజు సాయంత్రంగానీ, ఆదివారం గానీ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు మీడియా సమావేశాన్ని నిర్వహించి నోటిఫికేషన్‌ను అధికారికంగా విడుదల చేసే అవకాశముంది.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ పదవులకు రిజర్వేషన్లు ఖరారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేస్తూ జీవో నెంబర్ 41ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల కోసం మార్గదర్శకాలు జారీ చేసింది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ పదవులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకుంటున్నట్టు, ఎస్ఈఈఈపీసీ నివేదిక ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేయనున్నట్టు వెల్లడించింది. అదే సమయంలో అన్ని రిజర్వేషన్ల కోటాలోనూ మహిళలకు 50 శాతం వర్తింపజేయనున్నది. జిల్లా పరిషత్ చైర్మెన్/చైర్‌పర్సన్, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ రిజర్వేషన్ల కేటాయింపు నిర్ణయాన్ని కలెక్టర్లకు అప్పగించింది.

ఈసీతో డీజీపీ భేటీ

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదినితో డీజీపీ డాక్టర్ జితేందర్ శుక్రవారం భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య స్థానిక ఎన్నికలకు సబంధించి భద్రతా ఏర్పాట్లపైనే ప్రధాన చర్చ నడిచినట్టు విశ్వసనీయ సమాచారం. ఎన్నికలు ఎప్పుడు జరిగినా శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని డీజీపీ తెలిపారు. రాజకీయంగా సున్నితంగా ఉండే పలు ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు, ఎన్నికల సమయంలో పోలీసుల పాత్రపై ప్రధానంగా చర్చ జరిగినట్టు సమాచారం. మావోయిస్టుల ప్రభావం రాష్ట్రంపై లేదనీ, సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను అదుపులో ఉంచేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని ఎన్నికల సంఘానికి డీజీపీ జితేందర్ హామీ ఇచ్చినట్టు తెలిసింది.

# ఓజీ సినిమాకు షాక్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా టిక్కెట్ రేట్ల పెంపుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో అమలును నిలిపివేస్తూ హైకోర్టు శుక్రవారం మరోసారి ఆదేశాలను జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది. ఈలోగా ప్రభుత్వం ఓజీ సినిమా టిక్కెట్ రేట్లను ఎందుకు పెంచాలనే నిర్ణయం తీసుకుందో వివరిస్తూ కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. ఇదే తరహాలో సింగిల్ జడ్జి ఈ నెల 24న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల అమలును సవాల్ చేస్తూ సినిమా నిర్మాత, నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం విచారించి ఈ నెల 26వ తేదీ వరకు సింగిల్ జడ్జి ఆర్డర్ అమలును నిలిపివేసింది. ధరల పెంపు మెమోను సవాల్ చేసిన పిటిషన్‌ను మరోసారి సింగిల్ జడ్జి విచారణ చేయాలని డివిజన్ బెంచ్ చెప్పింది. దీంతో శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ విచారణ జరిపి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నెల 19న ప్రభుత్వం జారీ చేసిన మెమో అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులను మరోసారి జారీ చేశారు.

దీంతో పవన్ నటించిన సినిమా నిర్మాతకు చుక్కెదురైంది. ఈ నెల 19న ప్రభుత్వం జారీ చేసిన మోమోను సవాలు చేస్తూ బి.మల్లేశ్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని సీనియర్ న్యాయవాదులు ప్రకాశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి వాదించారు. టిక్కెట్ల ధరలను నియంత్రించే జీవో 120కు ప్రభుత్వం మినహాయింపునిస్తూ మెమో ఇవ్వడాన్ని సమర్ధించారు. ఈ అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. నిర్మాత, ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్లు కోట్ల రూపాయలను ఖర్చు చేసిన సినిమా వల్ల ఇక్కడ ఎంతోమందికి ఉపాధి కూడా లభిస్తోందని తెలిపారు. ప్రభుత్వ జీవో 120 ప్రకారం టికెట్లు వసూలు చేయాలన్న ఆదేశాలకు వ్యతిరేకంగా మెమో జారీ చేయడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. దీనికి ఉన్న చట్టబద్ధత తేల్చకుండా మెమో మేరకు టిక్కెట్ రేట్ల పెంపునకు ఉత్తర్వులు ఇవ్వలేమన్నారు. మెమో అమలును నిలిపివేస్తూ ఈనెల 24న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్టు ప్రకటించారు. ప్రతివాదులైన ప్రభుత్వం, నిర్మాత కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను అక్టోబరు 9వ తేదీకి వాయిదా వేశారు.

కేంద్ర రాష్ట్రాలకు నోటీసులు

ఆస్పత్రుల్లో బయోవేస్టేజ్ యూజర్ ఛార్జీలు వసూలు చేయాలన్న రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉత్తర్వులను సవాలు చేసిన పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు చేసింది. ఆస్పత్రుల్లోని బెడ్స్ ఆధారంగా చార్జీలను నిర్ణయిస్తూ జూన్ 4న రాష్ట్ర పీసీబీ ఉత్తర్వులు ఇవ్వడాన్ని డాక్టర్లు, తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హౌమ్స్ అసోసియేషన్ హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్లను డివిజన్ బెంచ్ విచారించింది. విచారణను అక్టోబరు 28వ తేదీకి వాయిదా వేసింది.

ప్రార్ధనలకు అనుమతి

హైదరాబాద్ బండ్లగూడలోని నూరిషా షరీఫ్ దర్గా వద్ద జామియా ఇలహియత్ ఇ నూరియా ప్రార్ధనలు చేసుకునేందుకు హైకోర్టు అనుమతిచ్చింది. ఇప్పటికే మరో వర్గానికి అనుమతిచ్చినందున పిటిషనర్లకు మరో సమయంలో అనుమతి ఇవ్వాలని తెలిపింది. అక్టోబరు 2 నుంచి 7వ తేదీ వరకు సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు ప్రార్ధనలకు అనుమతి ఇవ్వలేదంటూ జామియా ఇలహియత్ ఇ నూరియా వేసిన పిటిషన్‌లో ఈ ఉత్తర్వులను వెలువరించింది. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని సూచించింది.

# నేటి నుంచి జూనియర్ కాలేజీలకు దసరా సెలవులు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలకు శనివారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జూనియర్ కాలేజీలకు ఆదివారం నుంచి ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ భారీ వర్షాలు, ఇతర కారణాల నేపథ్యంలో జూనియర్ కాలేజీలకు శనివారం నుంచి సెలవులు ప్రకటించామని కార్యదర్శి తెలిపారు. శనివారం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలకు యాజమాన్యాలు దసరా సెలవులు ప్రకటించాలని ఆదేశించారు. ఈ సెలవులు వచ్చేనెల ఐదో తేదీ వరకు ఉంటాయని పేర్కొన్నారు. ఆరో తేదీన జూనియర్ కాలేజీల్లో తరగతులు పున ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ సెలవుల్లో తరగతులను నిర్వహిస్తే ఆ కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు పాటించకపోతే అవసరమైతే కాలేజీల అనుబంధ గుర్తింపును రద్దు చేస్తామని తెలిపారు.

# అప్రమత్తంగా ఉండండి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలపై సీఎస్ రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో శుక్రవారం సీఎం సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలనీ, అవరసమైతే వారిని షెల్టర్‌హోంలకు తరలించాలని సూచించారు. నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్‌ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అన్ని విభాగాలను అప్రమత్తం చేయాలని సీఎస్‌కు సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. విపత్తుల నిర్వహణా శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీరాజ్, రహదారులు, పోలీస్ విభాగాలతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సూచించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామనీ, ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలుపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. .

# రాష్ట్ర కొత్త డీజీపీ శివధర్‌రెడ్డి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ పోలీస్ డైరెక్టర్ జనరల్(డీజీపీ)గా రాష్ట్ర నిఘా విభాగం డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. సాంకేతికంగా ఆయనకు పోలీస్‌కోఆర్డినేషన్, డీజీపీ (ఫుల్ అడిషనల్ చార్జ్)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి శివధర్‌రెడ్డి ఉత్తర్వులను సచివాలయంలో అందుకున్నారు. ఆయనకు పోలీస్ శాఖలో అపార అనుభవంతో పాటు చిత్తశుద్ధి, నిజాయితీ, సమర్థుడైన ఐపీఎస్ అధికారిగా పేరున్నది. శివధర్‌రెడ్డి 1994లో ఐపీఎస్ సర్వీసుకు ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలిఖాన్ గ్రామంలో జన్మించిన శివధర్‌రెడ్డి హైదరాబాద్‌లోనే ఎల్ఎల్‌బీ వరకు విద్యాభ్యాసం చేశారు. కొంత కాలం పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. తర్వాత సివిల్ సర్వీస్ పరీక్ష రాసిన శివధర్‌రెడ్డి ఐపీఎస్ అధికారిగా పోలీస్ శాఖకు ఎంపికయ్యారు. మొదట విశాఖ జిల్లా అనకాపల్లి, చింతపల్లి ఏఎస్పీగా పోలీసు శాఖలో విధులను ప్రారంభించిన ఆయన తర్వాత గ్రేహౌండ్స్ ఏఎస్పీగా, అనంతరం నెల్లూరు, గుంటూరు, నల్లగొండ, శ్రీకాకుళం జిల్లాల ఎస్పీగా, హైదరాబాద్ నగర ట్రాఫిక్ డీసీపీగా, దక్షిణ మండలం డీసీపీగా విధులను నిర్వహించి సమర్థుడైన అధికారిగా పేరు పొందారు.

ఆ తర్వాత ఇంటర్నేషనల్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యాన కొసావో శాంతి పరిరక్షక దళంలో పని చేసిన ఆయన.. ఆ తర్వాత యాంటీ నక్సలైట్ నిఘా విభాగం (ఎస్ఐబీ) డీఐజీగా విధి నిర్వహణ సాగించారు. అనంతరం ఏసీబీ డైరెక్టర్‌గా పని




చేసిన ఆయన 2012 నుంచి 2014 వరకు వైజాగ్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2014 జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా అవతరించాక రాష్ట్ర తొలి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఆయన నియమితులయ్యారు. ఈ సమయంలోనే గ్యాంగ్‌స్టర్ నయీమ్ ఎన్‌కౌంటర్ జరిగింది. అనంతరం కొద్ది రోజుల తర్వాత కొన్ని కారణాలతో ప్రభుత్వం ఆయనను అక్కడి నుంచి ఆకస్మికంగా బదిలీ చేసింది. తెలంగాణకు బలమైన మద్దతుదారుడిగా పేరు పొందిన శివధర్‌రెడ్డిని ప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేయటం ఆ సమయంలో చర్చనీయాంశంగా మారింది.

ఆ తర్వాత రైల్వే, రోడ్డు భద్రత విభాగం ఐజీగా నియమితులయ్యారు. అక్కడి నుంచి డీజీపీ కార్యాలయంలో కోఆర్డినేషన్ ఐజీ, అదనపు డీజీగా దాదాపు ఎనిమిదేండ్ల పాటు పని చేసిన ఆయన.. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా తిరిగి నియమితులయ్యారు. అక్కడే డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హెూదాకు పదోన్నతి పొందిన శివధర్‌రెడ్డి.. తాజాగా రాష్ట్ర పోలీస్ బాస్ డీజీపీగా నియమితులయ్యారు.

# ప్రజావాణిలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ బాధితుల నిరసన



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: డీఎస్సీ క్రీడాకోట నియామకాల రీ-వెరిఫికేషన్ ఫలితాల గురించి తొమ్మిది నెలల నుంచి తిరుగుతున్నా తమకు న్యాయం జరగట్లేదని డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో నిరసన తెలిపారు. త్వరలో నిరాహార దీక్షకు దిగుతామని ప్రకటించారు. తమకు న్యాయం చేయాలని ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డికి మొరపెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని పట్టుబట్టారు. దీంతో ఇదే విషయంపై విద్యా, క్రీడా శాఖ అధికారులకు చిన్నారెడ్డి ఫోన్‌చేయగా..ఆ అధికారులు స్పందించలేదు. దీంతో ఆయన క్రీడా మంత్రిని కలవాలని సూచించారు. డీఎస్సీ 2024 స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు మాట్లాడుతూ.. 96 మంది జాతీయ క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, నిరాహార దీక్షలు చేస్తామని ప్రకటించారు. జాతీయ క్రీడాకారులమైన తమను కాదని క్రీడాకోట జీవో 74 కి వ్యతిరేకంగా జిల్లా సర్టిఫికెట్లు, దొంగ సర్టిఫికెట్లు ఉన్న వారికి ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. డీఎస్సీ 2024 నియామకాల్లో అవినీతి జరిగిందనీ, అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



సమావేశంక హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వహించబోవు అధికారులకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అధికారి తమ విధులకు సంబంధించి పూర్తి వివరాలపై తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం ఆయా అధికారులకు కేటాయించిన విధులను నిర్వర్తించి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎటువంటి సందేహాలు ఉన్నా, పైఅధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని వివరించారు ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పి సీఈవో గోవింద్, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి సారిగా అనాధ పిల్లలతో కలెక్టర్ సమావేశం - ఆయుష్మాన్ కార్డుల పంపిణీ

## పిల్లలతో సహపంక్తి భోజనం ...ప్రతి మూడు నెలలకు సమావేశం



అనాధ పిల్లలతో భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి కలెక్టరేట్ సమావేశ మందిరం లో శుక్రవారం అనాధ పిల్లలు, కోవిడ్ పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్ లతో కలెక్టర్ రాజర్షి షా సమావేశమయ్యారు. విద్యా, ఆరోగ్యం , వారి సమస్యలు తదితర అంశాలపై పిల్లలతో చర్చించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి, పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జిల్లాలోని 202 మంది పిల్లలకు ఆరోగ్యశ్రీ, 8 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించామని తెలిపారు. వసతి లేని అనాధ పిల్లల సంరక్షకులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతి మూడు నెలలకోసారి పిల్లలతో సమావేశమవుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రతీ ఒక్కరితో మాట్లాడించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు . ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే కాంపు ద్వారా పిల్లల రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, డీడబ్ల్యూఓ మిల్కా, డిసిపీఓ రాజేంద్రప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా... ఉత్తమ పనితీరుకు అవార్డుల పంట.



గవర్నర్ నుండి అవార్డు అందుకుంటున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా గత కొన్ని రోజులుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో గొప్ప గొప్ప అవార్డులు సాధిస్తూ వస్తుంది. జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా విరాజిల్లుతుంది. జిల్లా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరుతో ఎంతో గొప్ప పేరు సంపాదిస్తూ, ఎన్నో అవార్డులు, రివార్డులు సొంత చేసుకుంటుంది. దీనంతటికి జిల్లా అధికారుల కార్యదీక్షనే కారణం. ముఖ్యంగా ఏడాది కాలంలో మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి. జల్ సంచాయ్ – జన భాగిధారి, పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలు, బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు జిల్లాకు దక్కడం గర్వించదగ్గ విషయం.

జల్ సంచాయ్ – జన భాగిధారి కార్యక్రమంలో ఉత్తమ స్థానం లో నిలిచిన నిర్మల్ జిల్లా.

భూగర్భ జలాల సంరక్షణలో భాగంగా చేపట్టిన జల్ సంచాయ్ – జన భాగిధారి కార్యక్రమంలో భాగంగా తీసుకున్న చర్యలకు గాను నిర్మల్ జిల్లా దేశవ్యాప్తంగా అపార ఖ్యాతి గడించింది. వర్షపు నీటి సంరక్షణ, మెరుగైన ప్రజల భాగస్వామ్యంలో భాగంగా నిర్దేశించిన అన్ని పనులు పకడ్బందీగా పూర్తిచేసినందుకు గాను కేటగిరి – 2 లో జిల్లాకు జాతీయ స్థాయిలోనే రెండో ర్యాంకు సాధించి, కోటి రూపాయల నగదు బహుమతి సొంతం చేసుకుంది. ఇది జిల్లాకు ఎంతో గర్వకారణం. ఈ కార్యక్రమం ప్రతిపాదించిన నాటినుంచి అధికారులు ప్రజల భాగస్వామ్యంతో పనిచేశారు. జల సంరక్షణలో భాగంగా చెరువులు, వాగులు, వానజలాల హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, చెక్‌డ్యాంల నిర్మాణం, వాటికి మరమ్మత్తులు చేపట్టి, భూగర్భజలాలను సంరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాలన్నీ దేశవ్యాప్తంగా ఉన్నతాధికారుల మెప్పు పొందాయి. ఈ కార్యక్రమాలలో ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములను చేయడంతో ఈ విజయం సొంతమైంది. దేశ వ్యాప్తంగా నిర్మల్ జిల్లా రెండో ర్యాంకులో నిలవడం ఎంతో గొప్ప విషయం. ఇది అధికారుల కృషి, నిబద్ధతకు, ప్రజల భాగస్వామ్యానికి కొలమానం.

పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ విజయంతో పెరిగిన జిల్లా ఖ్యాతి.

ఇటీవలి నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా పెంబి బ్లాకు జాతీయస్థాయిలోనే నాలుగవ స్థానంలో నిలిచినందుకు కాంస్య పతకం లభించింది. దీంతో జిల్లా పేరు మరొక్కసారి దేశవ్యాప్తంగా ఖ్యాతిని గడిచింది.

నీతి అయోగ్ యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోనే అత్యంత వెనుకబడిన 500 మండలాలను ఎంపిక చేసింది. జిల్లాలోని పెంబి బ్లాకు ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఒక బ్లాకు గా ఎంపికైంది. ప్రభుత్వం ఈ బ్లాకుల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ఎంపిక కాబడిన పెంబి బ్లాకులో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలతో అధికారులంతా ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికై కృషి చేశారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా. మూడు నెలల పాటు అభివృద్ధి కార్యక్రమాలు యజ్ఞంలా నిర్వహించారు. వ్యవసాయ, వైద్య, విద్యా, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, తదితర శాఖల అధికారులు త్రైమాసిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం విషయాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. మధుమేహం, రక్తపోటు, పోషక లోపాల నివారణ అంశాల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఆరు సూచికలలో భాగంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమ అమలుకు ముందు, తర్వాత చూసుకుంటే గుణాత్మక మార్పులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో చేపట్టిన కృషికి గాను, జాతీయస్థాయిలోనే మెరుగైన ఫలితాలను సాధించి నాలుగవ స్థానంలో నిలిచింది. ఇందుకుగాను కాంస్య పతకం లభించింది. ఇప్పుడు ఈ పెంబి మండలం ఆకాంక్షిత మండలం నుంచి మార్గదర్శక మండలంగా మారింది. పెంబి బ్లాకు జాతీయ స్థాయిలోనే నాలుగవ స్థానంలో నిలిచింది.

ఉత్తమ పర్యాటక ప్రాంతంగా నిలిచిన నిర్మల్.

ఉత్తమ హస్తకళల విభాగంలో బెస్ట్ టూరిజం విలేజ్ గా నిర్మల్ జిల్లా నిలిచింది. 27 సెప్టెంబర్, 2024 న, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో పర్యాటక రంగానికి సంబంధించి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కొయ్య బొమ్మల పునరుజ్జీవనానికి, హస్తకళలు కాపాడేందుకు అధికారులు చేపట్టిన చర్యలకు గాను బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు లభించింది.

ఈ అవార్డులు, రివార్డులే కాకుండా, రాష్ట్రస్థాయిలోనూ పలు శాఖల పనితీరులో నిర్మల్ జిల్లా ఉత్తమ స్థానంలో నిలుస్తూ వచ్చింది. ఈ ఫలితాలన్నీ అధికారుల కృషికి, నిదర్శనం. ఈ ఉత్తమ ఫలితాలు భవిష్యత్తులో వివిధ శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి ఎంతగానో స్ఫూర్తిని నింపుతున్నాయి.

అవార్డులు జిల్లాకు గర్వకారణం.

“గడిచిన ఏడాది కాలంలోనే జిల్లాలోని వివిధ శాఖల్లో చేపట్టిన పనులకు మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు లభించాయి. ఇది జిల్లా అధికారుల కృషి, నిబద్ధతకు నిదర్శనం. జిల్లా చరిత్రలో మైలురాయి. పలు రంగాల్లో ఎన్నో విజయాలు సాధించేలా ప్రోత్సహించిన జిల్లా పూర్వపు ఇన్ చార్జి మంత్రి సీతక్క, ప్రస్తుత జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లకు ధన్యవాదాలు. వీరి ప్రోత్సాహం మరువలేనిది.

అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అందరూ కలసి నీటి సంరక్షణలో చేసిన కృషికి గాను జల్ సంచయ్ %–% జన భాగిధారి కార్యక్రమంలో జాతీయ స్థాయిలో రెండో ర్యాంక్ లభించింది. ఇది ఎంతో గర్వించదగ్గ విషయం. కొద్దిరోజుల క్రితమే నీతి ఆయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో చేపట్టిన పనులకు గాను జాతీయస్థాయిలోనే నాల్గవ స్థానం లభించింది. కాంస్య పథకం రావడం గొప్ప విషయం. ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో చేపట్టిన పనుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. కొయ్య బొమ్మల పరిరక్షణలో భాగంగా చేపట్టిన చర్యలకు గాను, నిర్మల్ జిల్లా బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డును సొంతం చేసుకుంది. ఇలా ఎన్నో అవార్డులు, రివార్డులు జిల్లాకు లభించడం సంతోషకరమైన విషయం. రాబోయే రోజుల్లో మరిన్ని రంగాల్లో జాతీయస్థాయిలో అగ్రస్థానం సాధించేలా కృషి చేస్తాం. ప్రజలందరినీ అన్ని కార్యక్రమాల్లో విస్తృతంగా భాగస్వామ్యం చేస్తాము. ప్రజలకు, అధికారులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు, శుభాకాంక్షలు.” అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

# మహిళ, శిశు, వికలాంగులు - వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆద్వర్యం లో పోషణ మాహ్” కార్యక్రమం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మహిళ, శిశు , వికలాంగులు / వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆద్వర్యం లో పోషణ మాహ్” కార్యక్రమాల లో భాగంగా జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్లో బ్రెస్ట్ ఫీడింగ్ కియోస్క్ ను శుక్రవారం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

శ్రీమతి అరోమా సింగ్ టకోర్, ఆర్ పి ఎఫ్ జి/ పి సి ఎస్ సి/ ఎస్ సి ఆర్ అమిత్ ప్రకాశ్ మిశ్ర డీఎస్పీ జిల్లా సంక్షేమ అధికారి కె. మిల్కా అష్ఫాక్ అబ్దుల్ ( డిసి పోషణ అభియాన్) పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.



నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని వివరించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,రజక సంఘం అధ్యక్షులు సట్ల నర్సయ్య, శంకర్, సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఊరు ఊరికో జమ్మి చెట్టు..

సారంగాపూర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని బిఆర్ఎస్ ఆద్వర్యంలో శుక్రవారం మండలంలో ప్రసిద్ధి గాంచిన అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ అడెల్లి పోచమ్మ చైర్మన్ సింగం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన మహా కార్యక్రమం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కో అడినేటర్ భోజనారాయణ, నిర్మల్ జిల్లా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ అశోక్ రాథోడ్,ఎం లక్ష్మణ్, సతీష్ గౌడ్, ప్రశాంత్ రాజేశ్వర్,, ఏం విట్టల్ , నాయిక రాజన్న, తదితరులు పాల్గొన్నారు.




# షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది .

## “చెరుకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం”.
## “బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు”

అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 26:ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది అని రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెరుకు రైతులు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు.ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో చెరుకు రైతులకు పెద్దదిక్కుగా ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి అప్పుడు మా ఆధ్వర్యం లో 2014లో 1000 మందితో మహాధర్నా నిర్వహించమని ఆయన అన్నారు.2019 లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ నుంచి బోధన్ చక్కెర కర్మాగారం వరకు పాదయాత్ర చేశామని అన్నారు. చెరుకు రైతుల ప్రయోజనార్థం భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉన్నదని రైతుల శ్రేయస్సును భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కోరుకుంటుందని డాక్టర్ రఘు అన్నారు. ముత్యంపేట చక్కెర కర్మాగారంని తెరిపించడం వల్లఎన్నో కుటుంబాలుబాగుపడతాయని, ముత్యంపేట చక్కెర కర్మాగారం చైర్మన్ కూడా కోరుట్ల నియోజకవర్గ రైతు బిడ్డకే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం మరవలేనిది



చాకలి ఐలమ్మ అమరే అంటూ నినాదాలు బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం చట్టం పరిధిలో కోర్టులో న్యాయం కోసం కొట్లాడిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ముందుగల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గొప్ప ప్రజాస్వామిక వాది చిట్యాల ఐలమ్మ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఐలమ్మ ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ఐలమ్మను యావత్ తెలంగాణ సమాజం ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలిమ్, అజీజ్, ముర్తుజా ,బషీర్, అఫ్సర్, అఫ్సర్ ఖాన్ ,ఫాహిమ్ ,దత్తు, గంగన్న ,రహీంఖాన్ ,సమీవుల్లాఖాన్ , కుదురుపాక సురేష్ ,గౌతం ,అట్ల గోవర్ధన్ రెడ్డి ,రెండ్ల రాజన్న, పరంకుశం వెంకటేష్, వసిమోదిన్, అలీమ్, సుంకరి నవీన్, దుర్వ నాని తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆర్థిక శాస్త్రంలో ప్రతిభ చూపి, దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన సాదాసీదా, నిజాయితీ కలిగిన నాయకుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. మావల లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ నినాదాలు చేసారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 1991లో ఆర్థిక సంక్షోభం సమయంలో తీసుకున్న ఆర్థిక సంస్కరణలు భారతదేశానికి కొత్త దారిని చూపాయని అన్నారు. లిబరలైజేషన్ – ప్రైవటైజేషన్ – గ్లోబలైజేషన్ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేశారని గుర్తు చేసారు. కార్యక్రమంలో రాజ్ మహ్మద్ ,గంగా రెడ్డి, టేకం మొకాషి, వాదసం జగన్, కె.మేఘరాజ్ , ఆలిమ్ ,శేఖర్ ,అజీస్ ముర్తుజా ,బషీర్ ,అఫ్సర్ ఖాన్ ,ఫాహిమ్ , దత్తు, గంగన్న రహీం ఖాన్ , సమీవుల్లాఖాన్ ,కుదురుపాక సురేష్, గౌతం, అట్ల గోవర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న ,పరంకుశం ,వెంకటేష్, వాసిమోదిన్ తదితరులు పాల్గొన్నారు.

## ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు - జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘన నివాళులు




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ రోజు తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, ధీరవనిత చాకలి ఐలమ్మ గారి జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీరనారి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చరిత్ర సృష్టించిన మహానుభావురాలు. ఈ జయంతి కార్యక్రమం లో ఏవో యూనస్ అలీ,ఆర్ ఐ రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రమేష్, ఆర్ఎస్ఐ లు , డి. పి. ఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

**ఇచ్చిన మాట ప్రకారం బోథ్ ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేయించాం**

**చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళు లర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



అమృత్ తెలంగాణ: వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రంలో గతంలో తాను మాట ఇచ్చిన ప్రకారంగా ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశామని వెంటనే పనులు కూడా మొదలు పెట్టుకోవచ్చని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. అందరం ఏకమై చాకలి ఐలమ్మ గారి ఆశయాలను సాధిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, ఎలుక రాజు, సుభాష్, శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, ప్రశాంత్, ప్రవీణ్, బాపురెడ్డి, రూప్చంద్, రఫీ, శేమిందర్ తదితరులు ఉన్నారు

## ఎంబీబీఎస్ సీటు సాధించిన మారుమూల గ్రామ విద్యార్థిని సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని కొరటికల్ బి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కుమార్తె బర్దవాల్ శ్రీజ ఇటీవల వెలువడిన ఎంబీబీఎస్ ఫలితాల్లో సీటు సాధించిన సందర్భంగా కొరటికల్ గ్రామంలో గల వారి నివాసంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ముందు ముందు కూడా ఇలాగే ఉన్నత చదువుల్లో రాణించాలని గ్రామ పేరును పెంచాలని అన్నారు. వీరి వెంట నానక్ సింగ్, సాబ్లే ప్రతాప్, మంగల్ సింగ్, శ్రీనివాస్, సాబ్లే సంతోష్, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, గులాబ్, మెర్సింగ్, రవీందర్, ముత్యం, రాజు, విజయ్, నజీర్, మెర్బాన్, గులాబ్ సింగ్, చందర్ సింగ్, దశరత్, ధరమ్ సింగ్, సుందర్ సింగ్ తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ గారి జయంతి

**మెట్ పల్లి కోరుట్ల పట్టణాలలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: ఈ సందర్భంగా ఆమె ధైర్యాన్ని, వీరత్వాన్ని, రైతు%–%కూలీల కోసం చేసిన పోరాటాన్ని ఘనంగా స్మరించారు.. చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళ మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమ చరిత్రలో అజరామరమైన శక్తి.నల్గొండలోని పోరాటాల్లో ఆమె చూపిన ధైర్యం, అన్యాయానికి వ్యతిరేకంగా చేసిన నిరసనలు మనందరికీ స్ఫూర్తి.ఆమె తెలంగాణ మహిళల ఆత్మవిశ్వాసానికి ప్రతీక. సమాజంలో న్యాయం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన ఆమె పోరాటాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తి తరతరాలకు వెలుగునిస్తుంది.ఆమె జయంతి సందర్భంగా మనమందరం ఆమె చూపిన మార్గంలో నడుస్తూ,సమానత్వ సమాజం నిర్మాణం వైపు కృషి చేద్దాం. తెలంగాణ గౌరవం చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.

## కొరటికల్ బి లో గల దుర్గామాత మండపాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నెరడిగొండ మండలంలోని కొరటికల్ బి గ్రామంలో నిర్వహించిన దుర్గాదేవి హారతి కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముందుగా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘనంగా సన్మానించారు. వీరి వెంట నానక్ సింగ్, సాబ్లే ప్రతాప్,

మంగల్ సింగ్, శ్రీనివాస్, సాబ్లే సంతోష్, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, గులాబ్, మెర్సింగ్, ముత్యం, రాజు, విజయ్, నజీర్, మెర్బాన్, గులాబ్ సింగ్, చందర్ సింగ్, దశరత్, ధరమ్ సింగ్, సుందర్ సింగ్ తదితరులు ఉన్నారు.

## వడ్డీ వ్యాపారులపై కొరడా జలుపించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో 43 బృందాలచే 13 మండలాలలో దాడులు.**

**అధిక వడ్డీలతో రైతులు ప్రజల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు**

**వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, భూములు రాయించుకొని వడ్డీలకిస్తున్న వడ్డీ వ్యాపారాలు.**

**13 మండలాలలో దడులు 10 పోలీస్ స్టేషన్లో పరిధిలో 18 కేసులు నమోదు.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆకస్మిక దాడులతో వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, చెక్కులు, పాస్ బుక్కులు, బాండ్ పేపర్స్, సేల్ డేట్స్ స్వాధీనం. నార్నూర్ నందు బంగారం కొదువ పెట్టుకుని అధిక వడ్డీకిస్తున్న వ్యాపారి వద్ద నుండి 12 గ్రాముల బంగారం,235 గ్రాముల వెండి స్వాధీనం. రైతులు అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడుస్తున్న వడ్డీ వ్యాపారులపై కొరడా జలుపించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో ఏకకాలంలో 13 మండలాలలో 43 బృందాలచే ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 10 మండలాలలో దాదాపు 18 కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, వ్యవసాయ భూములు తమ పేర్లపై రాయించుకొని వడ్డీ నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారుల పై దాడులు. దాడులలో వడ్డీ వ్యాపారాల వద్ద నుండి ప్రామిసరీ నోట్లో బాండ్లు చెక్కుబుక్కులు ఖాళీ పేపర్స్ స్టాంప్ పేపర్స్ సేల్ డేట్స్ లాంటివి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా నార్నూరు మండలంలో బంగారం కుదువ పెట్టుకొని అధిక వడ్డీకి డబ్బులను ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి వద్ద నుండి 12 గ్రాముల బంగారం 235 గ్రాముల వెండి స్వాధీనం చేసుకొని, నార్నర్ కు సంబంధించిన నిందితుడు ఉట్ల రవి S/O శంకరయ్య, లక్ష్మీ ప్రసన్న జ్యువెలర్స్, పై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ అక్రమార్కుల ఆటలు కట్టడం చేయడం జరుగుతుంది. అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు
ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు
తలమడుగు పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు
బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో నాలుగు కేసులు
బేల పోలీస్ స్టేషన్లో ఒక కేసు
ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు
గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు
నార్నూర్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు
ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్లో ఒక కేసు
ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు మొత్తం 18 కేసులు నమోదయాయని వివరాలను వెల్లడించారు.

ప్రజల అవసరాలను లబ్ధి చేసుకుంటూ వడ్డీ పేరుతో నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికట్టేలా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఇలాంటి ఆకస్మిక తనిఖీలను చేపట్టడం జరుగుతుందని అధిక వడ్డీలకు ఇచ్చే వడ్డీ వ్యాపారులు ప్రజలను మోసం చేయడం మానివేయాలని సూచించారు.

## అమృత్ తెలంగాణ వైస్ చైర్మన్ కుటుంబాన్నీ పరామర్శించిన అమృత్ తెలంగాణ దినపత్రిక చైర్మన్. సింగిడి అమృత్,





నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 25 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామానికిలి చెందిన , అమృత్ తెలంగాణ వైస్ చైర్మన్, డాక్టర్ కే ఎల్ రాములు, యొక్క సోదరుడు కడుగొల్ల లక్ష్మణ్, గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో వైద్యం పొందుతూ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న అమృత్ తెలంగాణ దినపత్రిక చైర్మన్ సింగిడి అమృత్ బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది ఆదే విధంగా కుటుంబికులకు ధైర్యంగా ఉండాలని కోరడం జరిగింది.

## అటవీ భూములను ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు..

జన్నారం : అమృత్ తెలంగాణ: అటవీ భూములను ఆక్రమిస్తే వన్యప్రాణి చట్టం, అటవీ చట్టం ద్వారా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎఫ్.డి.ఓ రామ్మోహన్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని అటవీ శాఖ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం డివిజన్ ఇంధన పెల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ లోని 249 కంపార్ట్మెంట్లో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలువురు గిరిజనులు 3 సంవత్సరాలగా అక్రమంగా వేసుకున్న తొమ్మిది గుడిసెలను మంచిర్యాల జిల్లాలోని వివిధ డివిజన్లకు చెందిన అటవీ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ సహాయముతో వన్యప్రాణి చట్టాలు, అటవీ చట్టాలను అనుసరించి 10 టీమ్ లుగా ఏర్పడి తొలగించినట్లు తెలిపారు. అంతేకాకుండా వారు అక్రమంగా నరికిన దాదాపు 350 టేకు చెట్లు, అక్రమంగా వేసుకున్న తొమ్మిది గుడిసెల స్థలములో బెదురు మొక్కలను నాటుతామని తెలిపారు. అలాగే కందకాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.

# షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది.

"చెరుకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం".
"బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు"





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 27: ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది అని రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెరుకు రైతులు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో చెరుకు రైతులకు పెద్దదిక్కుగా ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి అప్పుడు మా ఆధ్వర్యం లో 2014లో 1000 మందితో మహాధర్నా నిర్వహించమని ఆయన అన్నారు. 2019 లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ నుంచి బోధన్ చక్కెర కర్మాగారం వరకు పాదయాత్ర చేశామని అన్నారు. చెరుకు రైతుల ప్రయోజనార్థం భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉన్నదని రైతుల శ్రేయస్సును భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కోరుకుంటుందని డాక్టర్ రఘు అన్నారు. ముత్యంపేట చక్కెర కర్మాగారం ని తెరిపించడం వల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని, ముత్యంపేట చక్కెర కర్మాగారం చైర్మన్ కూడా కోరుట్ల నియోజకవర్గ రైతు బిడ్డకే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్నారు.

# మహాలక్ష్మి కీ కుంకుమార్చన

## అమ్మవారి కీ పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 26 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో శుక్రవారం భక్తులకు అమ్మవారు మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు ,భక్తులు అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు, అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్పగంటి మహేష్ శర్మ నిర్వహించారు. పంచహారతులు , నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు. మండపంలో మహిళలు అమ్మవారి కీ కుంకుమార్చన నిర్వహించి, అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహాదారు రెడ్డవేన అజయ్ కుమార్,కార్యనిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు,భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి అయిలమ్మ 130వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పలువురు నాయకులు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 26 , మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం గ్రామ పంచాయితీలో అధికారికంగా,మరియు కొత్త బస్టాండ్ దగ్గరలో ఉన్న చాకలి అయిలమ్మ విగ్రహానికి 130వ జయంతిని పురష్కరించుకుని పలు పార్టీల నాయకులు రజక యువజన సంఘాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు,మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలు ఎదిరించిన వీరమహిళ అని ,కేవలం భూస్వామ్య వ్యవస్థకు తిరుగుబాటు చేయడమే కాకుండా సమానత్వం,ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ, బానిసత్వానికి తలవంచకుండ పోరాటం చేసి ప్రజల్ని చైతన్యవంతులను చేసిన వీరమహిళ అని కొనియాడారు. అయిలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేస్తున్నామంటే గుండెల నిండా ఆస్ఫూర్తి,ధైర్యం పోరాట పటిమ నింపుకోవాలని పలువురు నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శి గడ్డం సౌజన్య, కారోబార్ గోల్కొండ పవన్, ఆశావర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, మాజీ సర్పంచ్ వణతడుపుల నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ సామ రవీందర్ లతో పాటు ,కాంగ్రెస్ నాయకులు గోల్కొండ రమేష్,మాసుల చిన్నయ్య, మహబూబ్ ఖాన్, బండపల్లి నర్సయ్య, గంధం రాజేశం , మాసుల బుచ్చిరెడ్డి , వర్ద సురేష్, నైనేని రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు దండ వేణి వెంకటరెడ్డి, దూ లూరి ప్రభాకర్ ,,బీజేపీ నాయకులు వనతడుపుల రమణాచారి, శివరాత్రి వెంకటేష్, మోరపాక ధర్మరాజు మరియు యువజన సంఘాల నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు




నివాళులు అర్పిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి


# చాకలి అయిలమ్మ 130వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పలువురు నాయకులు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 26 , మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం గ్రామ పంచాయితీలో అధికారికంగా,మరియు కొత్త బస్టాండ్ దగ్గరలో ఉన్న చాకలి అయిలమ్మ విగ్రహానికి 130వ జయంతిని పురష్కరించుకుని పలు పార్టీల నాయకులు రజక యువజన సంఘాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు,మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలు ఎదిరించిన వీరమహిళ అని ,కేవలం భూస్వామ్య వ్యవస్థకు తిరుగుబాటు చేయడమే కాకుండా సమానత్వం,ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ, బానిసత్వానికి తలవంచకుండ పోరాటం చేసి ప్రజల్ని చైతన్యవంతులను చేసిన వీరమహిళ అని కొనియాడారు. అయిలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేస్తున్నామంటే గుండెల నిండా ఆస్ఫూర్తి,ధైర్యం పోరాట పటిమ నింపుకోవాలని పలువురు నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శి గడ్డం సౌజన్య, కారోబార్ గోల్కొండ పవన్, ఆశావర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, మాజీ సర్పంచ్ వణతడుపుల నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ సామ రవీందర్ లతో పాటు ,కాంగ్రెస్ నాయకులు గోల్కొండ రమేష్,మాసుల చిన్నయ్య, మహబూబ్ ఖాన్, బండపల్లి నర్సయ్య, గంధం రాజేశం , మాసుల బుచ్చిరెడ్డి , వర్ద సురేష్, నైనేని రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు దండ వేణి వెంకటరెడ్డి, దూ లూరి ప్రభాకర్ ,,బీజేపీ నాయకులు వనతడుపుల రమణాచారి, శివరాత్రి వెంకటేష్, మోరపాక ధర్మరాజు మరియు యువజన సంఘాల నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు



చాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ సర్పంచ్ నాగరాజు

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?



రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.






# అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com